**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**శ్రీయుత కామినేని శ్రీనివాస్ గారికి,** **తేదీ : 03.10.2015**
గౌరవ వైద్య, ఆరోగ్య శాఖామాత్యులు,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
విజయవాడ.

ప్రచురణార్థం: ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

**అయ్యా,**

**విషయము : విలీన మండలాలలో మెడికల్ క్యాంపుల ఏర్పాటు – ప్రజల ఆరోగ్య పరిస్థితులు సహకరించాలని కోరుతూ...**

--- 0 ---

ఈ సంవత్సరం రాష్ట్రంలో విషజ్వరాలు బాగా పెరిగాయి. పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులనెదుర్కుంటున్నారు. ముఖ్యంగా పోలవరం విలీన మండలాల ప్రాంతాలలో ఈ సమస్యకు తోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. దీంతో ఈ ప్రాంత ప్రజలు అందునా గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ అత్యవసర పరిస్థితులలో గిరిజన సంఘం, జనవిజ్ఞాన వేదిక, మెడికల్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్‌లు సంయుక్తంగా చింతూరులో 23.09.15 నుండి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నాయి. అక్టోబరు 2 నాటికి 429 గ్రామాల నుండి 1305 మంది ఈ మెడికల్ క్యాంపులో పరీక్షలు, చేయించుకున్నారు. 295 రక్త నమూనాలు సేకరించగా అందులో 108 పి.ఎఫ్ మలేరియా పాజిటివ్‌గా తేలింది. ప్రభుత్వ అంచనాలకు మించి బ్రెయిన్ మలేరియా ఉన్నట్లు ఈ వైద్య క్యాంపు తెలియజేస్తున్నది. ఇది ఏజెన్సీ ఏరియాలో మరింత విజృంభించి మైదాన ప్రాంతాలకు కూడా విస్తరించే అవకాశం ఉంది. డెంగ్యూ జ్వరాలు, క్షయ కూడా తగినన్ని కేసులు నమోదవుతున్నాయి.

ఈ నేపధ్యంలో ప్రభుత్వం మారేడుమిల్లి, రంపచోడవరం, రాజవొమ్మంగి కేంద్రాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. అలాగే చింతూరులో మూడు సంఘాలు కలిసి స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న క్యాంపుకు ప్రభుత్వం ఆర్.డి.టి. కిట్స్, మలేరియా ఇతర వ్యాధుల చికిత్సలకవసరమైన యాంటీ బయాటిక్స్ ఇతర మందులు అందించాలని కోరుతున్నాం. అలాగే పై మూడు సంఘాలు నిర్వహించే క్యాంపు నిర్వహణకు ప్రతిరోజు ఇద్దరు డాక్టర్లు పని చేస్తున్నారు. ప్రభుత్వం కూడా ఈ

నెలాఖరు వరకు మరొక ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు నర్సులను పంపాలని కోరుతున్నాం.

ఆ ప్రాంత ప్రజలకు కుటుంబానికి 3-4 మెడికేటెడ్ దోమ తెరలు పంపిణీ చేయాలి. మలాథియన్ స్ప్రేయింగ్ కూడా చేయించాలి. గుర్తించిన రోగులందరికీ పోషకాహారం సరఫరా చేస్తే ఉపయోగ కరంగా ఉంటుంది. మీరు తక్షణం స్పందించి తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాము. మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టరు మిడియం బాబూరావు గారు తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు గారికి రాసిన లేఖ మీ సమాచారం కోసం ఇందులో జత చేయుచున్నాము.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**

రాష్ట్ర కార్యదర్శి